


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- ఏ కర్మ - మరో కర్మ కు **దారి** తీస్తుందో, ఆ కర్మ ప్రయాణానికి '**పునర్జన్మ**' అని పేరు.
  ఏ కర్మ - కర్మ **రాహిత్యానికి** దోహదపడుతుందో, ఆ కర్మ శూన్యానికి '**మోక్షం**' అని పేరు.

- నిద్రపోయేముందు లెక్కలేసుకుంటావు... నీ **ఆదాయం** ఎంత పెరిగిందని.
  నీవు నిద్ర పోయాక దేవుడు లెక్కలేసుకుంటాడు.. నీ **ఆయుష్షు** ఇంత తగ్గిందని.

- 'నేను ఫలానా' అనే **దేహాత్మ** భావమే చంద్రునికి (మనస్సుకు) పట్టిన గ్రహణం.
  గురువనుగ్రహం వలన అజ్ఞానం తొలగి **స్వరూపదర్శనం** కావడమే గ్రహణం తొలగడం.

- సత్యానికి **నిరూపణ** అవసరం లేదు; ఎందుకంటే అది **ఒక్కటే** ఉంది కనుక.
  అసత్యానికి **నిరూపణ** అవసరం లేదు; ఎందుకంటే అది అసలు **లేనే లేదు** కనుక.

- అమ్మ ప్రసవించక మునుపు తాను తల్లి గర్భంలో ఉంటాడు **అద్వైతంగా**;
  ప్రసవించిన తర్వాత తాను తల్లి ఒడిలో ఉంటాడు **ద్వైతంగా**.

- దేవుడి కోసం తీర్థాలు, పుణ్య క్షేత్రాలంటూ తిరుగుతావ్, **ఆయనెక్కడో** లేడు.
  శ్వాస తీసుకుంటూ సృష్టితో నువ్వేసుకున్న '**లంకె**'లోనే వున్నాడు.

- తెలుగు భాషలో మొదటి అక్షరం - అ. అమ్మను (శక్తిని) **ప్రేమించు**.
  చివరి అక్షరం - క్ష. **క్షమను** (నిష్కామ కర్మను) కలిగి ఉండు.